జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజాల కోసం

నిజామాబాద్

శుక్రవారం 25 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

## జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే



ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ : తెలంగాణ సచివాలయంలో నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం సమస్యలపై మంత్రితో చర్చించి, పదినెల పాలన గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలిసిన టీ యూ ఎఫ్ ఐ డీ సీ, సి డీ పి, నిధులు రాకపోవడంతో వాటిని వెంటనే విడుదల చేయాలనీ కోరుతూ వినతిపత్రం అందజేశారు.

## అభివృద్ధి పనులు వేగవంతంగా

# పూర్తిచేస్తాం



### నగర మేయర్ నీతు కిరణ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ : నగరంలోని 5డివిజన్లలో సుమారు 50లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించినట్లు మేయర్ తెలిపారు. 8వ డివిజన్ గణేష్ నగర్ కాలనిలో 10లక్షలతో సీసీ రోడ్డు పనులు 14 వ డివిజన్లో 10లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్డు, కల్వర్ట్ పనులను, 30వ డివిజన్ మాజీ డిప్యూటీ మేయర్ మిర్మాజాజ్ అలీ ఏరియాలో చేపట్టే సీసీ రోడ్డు పనులను 54వ డివిజన్ ముజాహిద్ నగర్ లో చేపట్టే సీసీ డ్రైనేజీ పనులను, 55వ డివిజన్ మాలపల్లి మస్జీద్ ముందర కాలనిలో లో చేపట్టే సీసీ డ్రైనేజీ పనులను 19వ డివిజన్ లో 10లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావలసిన బకాయిల విడుదలలో ఆలస్యం కావటం వల్ల అభివృద్ధి పనులను పరుగులు పెట్టించలేక పోతున్నామని అన్నారు. కేవలం మున్సిపల్ నిధులతో అభివృద్ధి



కష్టతరమని నగర ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నిధుల విడుదలకు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, స్థానిక కార్పొరేటర్లు విక్రమ్ గౌడ్, షకీల్, నసీర్, మీసాల సవిత శ్రీనివాస్, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్లు ముస్తాక్ అహ్మద్, సుదర్శన్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ సల్మాన్, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు ఘనంగా సన్మానం

ప్రజా జ్యోతి నిజామాబాద్ సిటీ : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతి రెడ్డి రాజిరెడ్డి పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రంథాలయ చైర్మన్ ను సన్మానించారు. గురువారం ఆయన నివాసంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, నగరాధ్యక్షుడు ప్రీతం, ఖాదీ బండార్ దినేష్, గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



### సహాయం చేసే చేతుల కోసం

## ఎదురుచూస్తున్న చిన్నారి

### మా పాపకు ఆర్థిక సహాయం చెయ్యండి తల్లిదండ్రుల ఆవేదన.



బోధన్ ప్రతినిధి అక్టోబర్ 24(ప్రజాజ్యోతి ): అందరి గుండెలను కదుపుతున్న సంఘటన సాయంకాలన ఆరుబయటా తోటి స్నేహితులతో ఆడుకునే వయసులో హాస్పటల్ బెడ్డుపై చికిత్స పొందుతున్న చిన్నారిని చూసి అందరి కన్నీరు మున్నీరవుతుంది. వివరాల్లోకి వెలితే ఏడపల్లి మండలం ఏఆర్ పి గ్రామానికి చెందిన పాపాగోని వినోద్ గౌడ్ రజిత దంపతులకు ఒక్కగానొక్కా సంతానం సుమనస వందిని (7).వినోద్ దంపతులు ప్రయివేట్ టీచర్లుగా బతుకు బండిని లాగుతున్నారు.ఇద్దరు కష్టపడి ఒక్కగానొక్కా కూతురుని కంటికి రెప్పలా సాకుతున్నారు.కానీ సుమనస వందిని 15రోజులనుండి అనారోగ్యం బారిన పడింది స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చూయించిన ఫలితం లేకపోయింది.చిన్నారికి రక్త సంబంధిత వ్యాధి లక్షణాలు ఉన్నాయని హైదరాబాద్ కు తరలించాలని వైద్యులు సూచించడంతో హుటాహుటిన చిన్నారిని హైదరాబాద్ రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్లో చేర్పించారు. అక్కడ వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించి చిన్నారి బోన్మరో వ్యాధితో బాధపడుతుందని చికిత్సకు పెద్ద మొత్తములో డబ్బులు అవసరమైతయని డాక్టర్లు తెలిపారు. గత 15రోజులనుండి చికిత్సకు 8 లక్షల నుండి 9 లక్షల వరకు ఖర్చు అయ్యాయి అని ఇంకా 20 నుండి 30 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆసుపత్రి వర్గాలు తెలుపుతున్నారు.ఇప్పటివరకు ఎలాగోలా అప్పు చేసి నెత్తుకొచ్చమని ఇప్పుడు అప్పు ఇచ్చేవారు కూడా లేరని చిన్నారి తండ్రి వినోద్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దాతలు సహాయం చేసి ఆదుకోవాలి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.గత రెండు రోజుల క్రితం ఏడపల్లి మండలం నుండి ఇరవై వేల రూపాయల వరకు ఆర్థిక సహాయం చేసారని. సాయం చెయ్యాలనుకునే దాతలు ఫోన్ పే నెంబర్ 8985866594 కు పంపాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## రైస్ మిల్లులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్ ఒకటో డివిజన్లోని కాలూర్ గ్రామస్తులు గ్రామంలోని రైస్ మిల్లులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈమేరకు గురువారం వీడీసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మకరంద్ కు ఫిర్యాదు చేశారు. రైస్ మిల్లుల నుంచి విడుదల అవుతున్న నీరు స్థానిక చెరువులోకి వదులుతుండటంతో పశువులు చనిపోతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పాటు భారీవాహనాలతో రోడ్డు పాడవుతుందని తెలిపారు. తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ను కోరారు.


## బెటాలియన్ లో రక్తదాన శిబిరం



**ప్రజా జ్యోతి నిజామాబాద్ ప్రతినిధి**

డిచ్ పల్లి ఏడో బెటాలియన్లో గురువారం కమాండెంట్ సురేశ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి అధికారుల పర్యవేక్షణలో నిర్వహించిన శిబిరంలో 20 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో బెటాలియన్ ఆస్ఐలు పి.వెంకటేశ్వర్లు, బి.శ్యాంరావు, బి.వసంత్గవు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలసిన మాజీ సర్పంచ్.



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 24(ప్రజాజ్యోతి ):**
ఇటీవల జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమింపబడ్డ అంతి రెడ్డి రాజారెడ్డిని సాటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జావిదోద్దిన్ గురువారం రోజున మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇంకా పై పదవులకు ఎదగాలని అయన తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో విస్తృతంగా పర్యటించిన మున్సిపల్ కమిషనర్





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నగరంలోని పలు డివిజన్లలో కొనసాగుతున్న పనులను గురువారం మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ పరిశీలించారు. 50వ డివిజన్లో చేపడుతున్న కమిటీహాల్ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. కమిటీహాల్ నిర్మాణం పూర్తయ్యేందుకు నిధులు కేటాయిస్తామన్నారు. అదేవిధంగా 35వ డివిజన్లో ఆయా కాలనీలలో రోడ్లు, డ్రెయినేజీలను పరిశీలించారు. అలాగే కార్యక్రమంలో కొర్పొరేటర్ బట్టు రాఘవేందర్, ఏఈ ఇనాయత్ కరీం, సానిటరీ ఇన్స్పెక్టర్ పావని, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్ల ప్రక్రియలో ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ కింద అప్లికేషన్ చేసుకున్న వారి వివరాలు తనిఖీ చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంట సంబంధిత శాఖ అధికారులు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నగరం లో టిఫిన్ సెంటర్స్,హొటళ్లలో తనిఖీలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఆదేశానుసారం డిప్యూటీ కమిషనర్ మరియు సైనికరి ఇన్స్పెక్టర్ మహిపాల్ ఆధ్వర్యంలో పలు టిఫిన్ సెంటర్లో మరియు హొటళ్లను తనిఖీలు చేయడం జరిగింది తనికెల్లో భాగంగా పారిశుద్ధ్యం మరియు వారు ఉపయోగించే పదార్థాలను పరిశీలించడం జరిగింది. పరిశుద్ధంగా లేని హొటళ్లకు మరియు టిఫిన్ సెంటర్లకు జరిమానా విధించడం జరిగింది డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ హొటల్ టిఫిన్ సెంటర్లు మరియు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో పారిశుద్ధ్యం మరియు కుళ్ళిపోయిన కూరగాయలు గాని మాంసం కానీ ఉన్న యెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కావున అందరూ నాణ్యతమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని సూచించారు లేనియెడల వారి యొక్క ట్రేడ్ లైసెన్స్ మరియు షాప్ సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది



# కరెంటు చార్జీలు పెంచి మధ్య తరగతి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

**-తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ బి కేశవులు**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** కరెంటు చార్జీలు పెంచి మధ్యతరగతి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు అని తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ బి కేశవులు తెలిపారు. ఈ మేరకు గురువారం విద్యుత్ పంపిణీ సంస్థల వార్షిక ఆదాయ వనరులపై విద్యుత్ నియంత్రణ మండలి నిజామాబాద్ లో బహిరంగ విచారణ చెపట్టడం వృథా ప్రయాసనేనని , విద్యుత్ పంపిణీ సంస్థల కష్టాల్లో ఉన్నాయని ప్రచారం చేయడము, ఫలితంగా భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో ప్రజల పై భారం మోపడం ప్రస్తుత పరిస్థితుల్లో ఏ మాత్రం మంచిది కాదని, ఈ ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ కేశవులు విద్యుత్ నియంత్రణ మండలికి పంపిన లేఖలో పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచాలంటూ 9 ప్రతిపాదనలు ఏవైతే డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని, విద్యుత్ అనేది రాష్ట్ర అభివృద్ధితో ముడిపడి న అంశమని అన్నారు. 300 యూనిట్లు దాటితే ప్రస్తుతం యూనిట్కు రూ.10 ఫిక్స్డ్ ఛార్జీ వసూలు చేస్తున్నారని, ఆ పరిధి దాటితే ప్రస్తుతం ఉన్నదానికంటే 50 రూపాయాల వరకు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని, ఈ ప్రతిపాదనను తిరస్కరించాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో డిస్కంలకు రూ. 14 వేల 222 కోట్లు ఆదాయలోటు ఉన్నదని డిస్కంలు విద్యుత్ నియంత్రణ మండలికి పిటిషన్ దాఖలు చేశాయని, ఉత్పత్తి సంస్థల నుంచి కొంటున్న కరెంట్కు, వినియోగదారులకు పంపిణీ చేస్తున్న విద్యుత్కు భారీగా లోటు ఉందని డిస్కమ్ లు తెలుపుతున్నాయని, వాటిని పూడ్చుకునేందుకు చార్జీలు పెంచుకునేందుకు అవకాశం ఇవ్వాలని డిస్కంలు ఈఆర్సీ ఎదుట పిటిషన్ దాఖలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నా మని డాక్టర్. కేశవులు తెలిపారు.గతంలో ప్రజలపై భారం వేయకుండా ట్రూఅప్ చార్జీల కోసం నెలకు వెయ్యి కోట్లు ప్రభుత్వమే భరించాలని, ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లోకి నెడుతుందని వాపోయారు. సామాన్యుల గృహాలకు సంబంధించి బలంగా, పరిశ్రమలన్నింటినీ ఒకే కేటగిరీ అనే ప్రతిపాదన చేస్తున్నారని, ఇది చాలా అసంబద్ధమైన ప్రతిపాదన అని, ఇది పరిశ్రమలకు తీవ్ర అన్యాయం చేసే నిర్ణయమని పేర్కొన్నారు.

## ప్రపంచ పోలియో దినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :
పోలియో నిర్మూలనలో రోటరీ క్లబ్ కీలక పాత్ర పోషించినట్లు నిజామాబాద్ క్లబ్ అధ్యక్షుడు విజయరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రపంచ పోలియో దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా రోటరీ క్లబ్ పోలియో నిర్మూలనకు పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హరిచరణ్ విద్యాలయ విద్యార్థులు, రాజస్థానీ శిక్షా సమితి అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ అగర్వాల్, వల్లభ సారిడా, క్లబ్ కార్యదర్శి గంగారెడ్డి, బాబురావు, నర్సింగ్ రావు, రమేష్, రాజ్ కుమార్ సుబేదార్, ప్రకాష్, సతీష్, గోపాల్ సోని, శ్రీరాంసోని తదితరులు పాల్గొన్నారు.

## వి హెచ్ పి కార్యాలయంలో సత్యాపన బైఠక్ కార్యక్రమం



ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ : నగరంలోని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో గురువారం సత్యాపన బైఠక్ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా నగర ఉపాధ్యక్షుడిగా బాసొల్లా నీకేష్, నగర గోరక్షక్గా రణదీప్ ను జిల్లా అధ్యక్షుడిగా దినేష్ ఠాకూర్ నియమించారు.
కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రెబ్బ ఆనం, గాజుల దయానంద్, దాత్రిక రమేష్ తేలు శేఖర్, మహేష్, రామ్ చటర్జీ, అఖిల్, సురేష్, ఎండల సాయి పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ


## ఈనెల 26, 27న జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు పిలుపు



ప్రజా జ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:
ఈనెల 26, 27 తేదీలలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం సిపిఎం జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. ఈనెల 26 27న రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జరుగుతున్న సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ నెల 26 ఉదయం గంటలకు10 గంటలకు మహాసభ సందర్భంగా ధర్నా చౌక్ నుండి ర్యాలీ రైల్వే స్టేషన్ మీదగా రాజీవ్ గాంధీ ఆడిటోరం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో బహిరంగ సభ కొనసాగుతుంది. ఈ బహిరంగ సభకు సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, టి జ్యోతి పాలడుగు భాస్కర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్వీ రమ హాజరవుతున్నారు. అన్నారు. బహిరంగ సభ అనంతరం ప్రతినిధుల సభ కొనసాగుతుంది అని తెలియజేశారు. దేశ రాజకీయాలలో సిపిఎం పార్టీ కీలక పాత్ర పోషిస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసు దేశానికి ఇరుసు లాంటి వ్యవసాయరంగం సంక్షంలోకి నెట్టివేసే చట్టాలని కేంద్ర ప్రభుత్వం చేస్తే దేశంలోని రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాలను కలిసొచ్చే వారందరినీ కలుపుకొని పోరాట కూటమిని ఏర్పాటు చేసి ప్రభుత్వంపై పోరాటం చేయడానికి పిలుపునిచ్చారు. అందులో భాగమే 14 నెలల పాటు కొనసాగిన రైతు పోరాటం, 750 మంది రైతులు ఈ పోరాటంలో ప్రాణాలు కోల్పోయారు. సమరశీలంగా దేశవ్యాప్తంగా జరిగింది. చివరకు కేంద్ర ప్రభుత్వం ఈ పోరాటానికి మెడలు వంచక తప్పలేదు, మొదటిసారిగా తలొగ్గి చేసిన చట్టాలను వెనక్కు తీసుకున్నది. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తూ రాతపూర్వకంగా హామీ ఇచ్చింది. ఇది ప్రపంచంలోనే సాధించిన సమరశీల పోరాట విజయం ఈ ఘనత సిపిఎం పార్టీకే దక్కింది. అలాగే కార్మికుల సంక్షేమం కోసం 44 చట్టాలుగా ఉన్న వాటిని 4 కోడ్లుగా మార్చి అభద్రతలోకి కార్మిక వర్గాలకు నెట్టివేసిన మోడీ ప్రభుత్వం పైన చట్టసభ లోపల బయట సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేసింది. అదే విదంగా సిపిఎం పార్టీ మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. 2022లో ఆల్ ఇండియా మహాసభలు జరిగినాయి. ఆనాడు తీసుకున్న కార్తవ్యాలను తప్పకుండా అమలు చేస్తూ వచ్చాము. మళ్లీ ఆల్ ఇండియా మహాసభలు ఏప్రిల్లో జరుపుకోవాలని కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది అందులో భాగమే క్షేత్రస్థాయి నుండి పార్టీ మహాసభలు జరుగుతున్నాయి. నిజామాబాద్ జిల్లా మహాసభలు కూడా అక్టోబర్ 26,27 తేదీలలో నిజామాబాదులో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జరుగుతున్నాయ అన్ని వర్గాల ప్రజలు కార్మికులు రైతులు హాజరై పెద్ద ఎత్తున బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు
పెద్ది వెంకట్రాములు నూర్జహాన్, వెంకటేష్ శంకర్ గౌడ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందరవళి దీపావళి

## దీపం జ్యోతిః పరబ్రహ్మ దీపం సర్వ తమోపహమ్ దీపేన సాధ్యతే సర్వం సంధ్యా దీపం నమోస్తుతే



దసరా సరదాల ఆనంద హేలకు పరాకాష్ట. ఆ తరువార 20 రోజులకు వచ్చే దీపావళి... ఆనందరవళి. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వేడుక. "ఉపదేశ గ్రంథాలలో భగవద్గీతకు ఎంత ఖ్యాతి ఉందో పండుగలలో దీపావళికి అంతటి ఖ్యాతి ఉంది. భారతదేశంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క పండుగకు ఒక్కో ప్రాధాన్యత ఉంటుంది. కానీ దీపావళిని మాత్రం అన్ని ప్రాంతాలవారు సంతోషంగా జరుపుకొంటారు" అని శ్రీ కంచి పరమాచార్యులు పేర్కొన్నారు. భారతదేశంలోని పశ్చిమ, ఉత్తర ప్రాంతాల ప్రజలు ఈ పండుగను... భాద్రపద మాసంలోని చివరి మూడు రోజులు... 'ధనత్రయోదశి', 'నరక చతుర్దశి', 'దీపావళి'గాను, ఆశ్వయుజ మాసంలోని తొలి రెండు రోజులు... 'బలి పాడ్యమి', 'భాతృ విదియ'గాను జరుపుకొంటారు. వీటిలో ప్రతిదానికీ పౌరాణికమైన, సంప్రదాయికమైన కథలు ఉన్నాయి. నరక చతుర్దశికి తమిళనాడులో ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఆశ్వయుజ అమావాస్య నాడు దీపావళిని 'కాళీ పూజ'గా నిర్వహిస్తారు. 'దీపానాం ఆవళి' అనేది దీపావళికి వ్యుత్పత్తి. అంటే 'దీపాల వరుస' అని అర్థం. దీనికే 'కౌముదీ ఉత్సవం', 'దీపాలికా ఉత్సవం', 'దివ్వెల పండుగ' అనే పేర్లు ఉన్నాయి. చీకట్లను తొలగించి, చైతన్య దీప్తులను విరజిమ్మే ఆనందోత్సవమైన దీపావళిని పరబ్రహ్మ స్వరూపంగా భావన చేశారు ఋషులు.

**'దీపం జ్యోతిః పరబ్రహ్మ దీపం సర్వ తమోపహమ్**

దీపేన సాధ్యతే సర్వం సంధ్యా దీపం నమోస్తుతే' అన్నారు. 'తమసోమా జ్యోతిర్గమయ' అన్నది వేదం. బాహ్యమైన చీకట్లనే కాకుండా... అంతర్గతంగా ఉన్న తమోగుణాన్ని (అవిద్యను, అజ్ఞానాన్ని) తొలగించి, జ్ఞానాన్ని ప్రసాదించి, వెలుగుబాటలో ప్రసరించేదిగా దీపావళిని ప్రస్తుతించారు పూర్వులు. ఈ పండుగకు ఆధ్యాత్మిక, పురాణ, ఇతిహాస, సామాజిక ప్రాధాన్యత ఉంది. ఆది శంకరులు షణ్మతాలను ఏకతాటిపైకి తెచ్చి, పంచాయతన పూజా విధానాన్ని ఏర్పరిచారు. అందులో కాలాగ్ని స్వరూపుడైన స్కందుడికి చోటు కల్పించలేదు. అందుకు ప్రతీకగా జ్యోతి ప్రజ్వలనం అనే విధిని ప్రవేశపెట్టారు. అదే దీపారాధన. ఏ పూజ చేసినా జ్యోతి ప్రజ్వలనంతోనే ఆరంభమవుతుంది. పంచభూతాలలో ముఖ్యమైన అగ్నికి సంకేతం దీపారాధన. సూర్యుడిలో ఉండేది అగ్ని. అది లేకపోతే జగత్తు లేదు. సూర్యారాధనలో అగ్ని ఆరాధన అంతర్భాగం. అలాగే పంచభూత లింగాలలో అరుణాచలేశ్వరుడి (అగ్ని లింగం) ప్రాధాన్యం జగద్విదితం. దీపాన్ని అత్యున్నత గుణాలకు ప్రతీకగా కూడా పూర్వకవులు ఉదహరించిన సందర్భాలు అనేకం. శ్రీరాముణ్ణి 'రఘుకులాన్వయ రత్నదీపం'గా వర్ణించాడు వాల్మీకి. 'లోకైక దీపాంకురాం' అనేది 'శ్రీసూక్తం'లో మహాలక్ష్మీ వర్ణన.

తెలుగు ప్రాంతాల్లో, కర్ణాటకలో రెండు రోజులపాటు... నరక చతుర్దశిని, దీపావళిని జరుపుకొంటారు. తొలి రోజు నరక చతుర్దశి. నరకాసురుణ్ణి సత్యభామా సమేతుడై శ్రీకృష్ణుడు సంహరించిన కథ అందరికీ తెలిసినదే. ఆ రోజు ప్రతి ఇల్లు మంగళతోరణాలతో, రంగవల్లులతో కళకళలాతుడూ ఉంటుంది. అందరూ వేకువజామునే లేచి, అభ్యంగన స్నానాలు ఆచరిస్తారు. ఇష్ట దైవాన్ని పూజిస్తారు. సంధ్యా సమయంలో వీధి గుమ్మానికి ఇరువైపులా ప్రమిదలతో దీపాలను పెడతారు. వాటిని 'యమ దీపం' అంటారు. రెండవరోజు దీపావళి. భారతీయులందరూ జరుపుకొనే ముఖ్యమైన పర్వదినం. తొలినాటి మాదిరిగానే నువ్వుల నూనెతో అభ్యంగన స్నానం చేస్తారు. నువ్వుల నూనెలో లక్ష్మి, జలంలో గంగ ఉంటారనేది అనాది విశ్వాసం. నూతన వస్త్రాలను ధరించి, పూజా మందిరంలో, తులసికోట దగ్గర దీపాలను వెలిగిస్తారు. ఇష్టదేవతా ప్రార్థన చేస్తారు. సమీపంలోని ఆలయాలను సందర్శిస్తారు. పితృ దేవతలకు తర్పణాలు వదిలే సంప్రదాయం కూడా ఉంది. అనంతరం విందు భోజనాలు చేస్తారు. ప్రదోష సమయంలో ఇల్లు, వాకిలి చిమ్మి, కల్లాపు జల్లి, ముగ్గులు పెడతారు. పూజా మందిరంలో లక్ష్మీ ప్రతిమను ఆరాధించి, వివిధ నైవేద్యాలు పెడతారు. ప్రమిదలలో దీపాలు వెలిగిస్తారు. ఆ దీపాల వరుసలను ప్రతి గుమ్మం ముందు అలంకరిస్తారు. పెద్దలు, పిల్లలు ఆనందోత్సాహాలతో బాణాసంచా వెలిగిస్తారు. ఈ దీపోత్సవం... మహాలయ పక్షంలో భూలోకానికి వచ్చిన పితృ దేవతలు తిరిగి స్వర్గానికి వెళ్ళడానికి వెలుగు చూపించడానికేననే అభిప్రాయం కూడా ఉంది. రాత్రి ఇంటిని శుభ్రపరిచి, పేరుకున్న చెత్తా చెదారాన్ని ఊడ్చి, వీధిలో పడేస్తారు. దీన్ని ఇంటిలో ఉన్న 'అలక్ష్మి'ని ఇంటి నుంచి బయటకు పంపించే ప్రక్రియగా భావిస్తారు. ఆ మరునాటి నుంచి శివ కేశవులకు ప్రీతికరమైన కార్తిక మాసం మొదలవుతుంది.